క్లుప్తంగా

అల్లీపురంలో 16 నుంచి గ్రామీణ కబడ్డీ పోటీలు

మఠంపల్లి : క్రిస్మస్‌ను పురస్కరించుకొని మఠంపల్లి మండలంలోని అల్లీపురంలో ఈనెల 16వ తేదీ నుంచి 19 వరకు ఇస్మాయిల్ యూత్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.15,016, రెండవ రూ.13,016, మూడవ రూ.11,016, నాలుగవ రూ.9,016, ఐదవ బహుమతి రూ.8,016 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్‌కు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని, విజేతలకు షీల్డ్‌లు అందజేస్తామని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025వ సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రాహ్మణులు సంఘటితంగా ఉండి గాయత్రి భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. సంఘం నాయకులు ఎం.దామోదరాచార్యులు, డి.రామకృష్ణ ప్రసాద్, శ్యాంసుందర్, అర్చకులు ఎస్.రంగభట్టాచార్యులు, బి.వెంకటేశ్వరశర్మ, చంద్రశేఖర శర్మ, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విత్తన శుద్ధిపై అవగాహన



విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థినులు

గరిడేపల్లి : హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి గ్రామంలో కేవీకే ఆధ్వర్యంలో వరిలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. ట్రైకోడెర్మ, సూడోమోనస్‌తో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. 50 కిలోల వరి విత్తనాలకు 500 గ్రాముల ట్రైకోడెర్మ, సూడోమోనస్ వేయడం ద్వారా నేల ద్వారా వచ్చే తెగుళ్లను నివారించుకోవచ్చని తెలిపారు. మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు గీతిక, వర్ధిని, నందిని, లావణ్య, హిరణ్మయి, హరిణి, కృష్ణవేణి, మేఘన, రైతులు కృష్ణయ్య, స్వామి, నవీన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్, సిబ్బంది

నేరేడుచర్ల : ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన వీధుల్లో వాహనాల తనిఖీతో పాటు ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు తమ బండ్లను రోడ్డుకు దూరంగా పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని సూచించారు. తమకు సూచించిన స్థానాల్లోనే ఆర్టీసీ బస్సులు, ఆటోలు ఆపాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాల పత్రాలు కలిగి ఉండాలన్నారు. తనిఖీలలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

మృతులకు నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన ఇర్ల పూర్ణమ్మ, మాదాసి మరియమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ కురుకుంట్ల శ్రీనివాస రెడ్డి, పులి రాజారావు, కుక్కడపు నాగరాజు, ఎండీ.బావుద్దీన్, కుక్కడపు సైదులు, మాదాసి నగేష్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు మునుకుంట్ల రమణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం మునగాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ జిల్లా కార్యదర్శులు ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు అమరబోయిన మట్టయ్య యాదవ్, జిల్లేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల : ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ బి.శిరీష కోరారు. శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులకు మండల కేంద్రంలో గల రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు, అనాథలు, ట్రాన్స్‌జెండర్లు, గతంలో అగ్నిప్రమాదాలు ఇతర కారణాలతో నివాస గృహాలు కోల్పోయిన వారిని గుర్తించాలన్నారు. తప్పులకు తావులేకుండా సర్వే చేపట్టాలని కోరారు. ఈనెల 25 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీఓ దార శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమావేశం

నడిగూడెం : మండల వ్యాప్తంగా చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేకు సహకరించాలని ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది యాప్ ద్వారా సర్వే చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్



మునగాల : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శిరీష

హేమలత, ఎంపీఓ విజయకుమారి, ఏపీఎం రామలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నడిగూడెం : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ కోరారు. శుక్రవారం మండలంలోని బృందావనపురంలో సర్వేను ఆయన పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. యాప్‌లో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఇందిరమ్మ గ్రామ కమిటీల సభ్యులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అస్గర్‌అలీ, తహసీల్దార్ జ్యోతి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రజాపాలనతో దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు అధికారులు వెళ్లి అర్హులను గుర్తించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ



చిలుకూరులో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

కమిటీ సభ్యులు నిజమైన అర్హులను గుర్తించేందుకు సహకరించాలన్నారు. మండలంలో 11,914 మంది తమకు ఇళ్లు లేవని దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ ఎంపీఓ ఫరీద్, హౌసింగ్ ఏఈ పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ గ్రామ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం 7239 దరఖాస్తులు

నేరేడుచర్ల : ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకు మండల వ్యాప్తంగా 7239 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం బొడలదిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 522 ఇళ్ల దరఖాస్తులపై సర్వే పూర్తి అయిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కూడా తమకు కేటాయించిన దరఖాస్తుల్లో ఉన్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఇళ్ల సర్వేను సమర్థంగా నిర్వహించాలి

చిలుకూరు : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమర్థంగా నిర్వహించాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. శుక్రవారం చిలుకూరులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి వివరాలు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



నేరేడుచర్ల : బొడలదిన్నెలో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి



నడిగూడెం : బృందావనపురంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై సర్వే చేస్తున్న సిబ్బంది

అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

కోదాడరూరల్ : అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ఫైర్ స్టేషన్‌లో సిబ్బందిని సన్మానించి మాట్లాడారు. ఇటీవల పట్టణంలోని 22వ వార్డులో ప్రమాదవశాత్తు రెండు ఇళ్లల్లో అగ్ని ప్రమాదం జరగగా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మంటలను ఆర్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, వీరబాబు, విజయ్‌కుమార్, సురేందర్‌రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు, మట్టయ్య, రవి ఉన్నారు.



అగ్నిమాపక సిబ్బందిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మట్టపల్లి క్షేత్రం వద్ద కృష్ణానదికి హారతి

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వద్ద కృష్ణానదికి శుక్రవారం అర్చకులు, భక్తులు హారతులు ఇచ్చారు. ఈసందర్భంగా శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను నదిలోని ప్రహ్లాద ఘాట్‌కు మంగళ వాయిద్యాలనడుమ తరలించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రవేశం అనంతరం మహానివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా స్వామివారి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణి భూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



మట్టపల్లి క్షేత్రం వద్ద ప్రహ్లాద ఘాట్‌లో కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు

లిఫ్ట్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మునగాల : సాగర్ ఎడమ కాలువపై గల ఎత్తిపోతల పథకాల్లో గత కొన్నేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్–30, 31 ఎత్తిపోతల పథకం చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 25 ఏళ్లుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్న ఆపరేటర్లు, లస్కర్లు, వాచ్‌మెన్‌లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని కోరారు. ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న వీరిని కాదని ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా ఎలాంటి అనుభవం లేనివారిని నియమించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకాల సిబ్బందికి రైతాంగం అండగా ఉంటుందని, వారికోసం పోరాడుతుందని తెలిపారు. పలు ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కాలువలను పునరుద్ధరించి, మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పోటు లక్ష్మయ్య, పోటు వెంకటరామయ్య, అశోక్‌కుమార్, రావులపెంట వెంకన్న, తాళ్లూరి సూర్యం, శరగాని సాంబయ్య, ధరావత్ రవి, రాజు, రేఖ లింగయ్య, చినరాములు, సైదులు, ప్రసాద్ పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత దళితబంధు నిధులను తక్షణమే విడుదల చేయాలని దళితబంధు సాధన సమితి నాయకుడు పల్లెపంగ నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి విడతలో కొంతమంది దళితులకు దళితబంధు ఇచ్చిందని, రెండవ విడత లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో ఎన్నికల కోడ్ వచ్చి పథకం నిలిచిపోయిందని తెలిపారు. అసెంబ్లీలో దళిత బంధు నిధులపై చర్చించి విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో దళిత బంధు సాధన సమితి నాయకులు లకుమళ్ల రవీందర్, నందిపాటి గురువయ్య, ఇంజమూరి రాములు, లంకెపల్లి నాగార్జున, రాజేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రజా పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

గరిడేపల్లి : ఓట్లు, సీట్ల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి వారి పక్షాన నిరంతరం పోరాటాలు చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పొనుగోడు గ్రామంలో సీపీఎం సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధిపై దృష్టి సారించకుండా మతం ఆధారంగా పరిపాలన చేస్తుందని రైతు సంఘం జిల్లా నాయకుడు బిల్లా కనకయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండే లింగరాజు, గెల్లి విజయ్‌కుమార్, వేశాల సత్యనారాయణ, సుజాత పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నాగరాజు (ఫైల్)

హుజూర్‌నగర్ : గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఇందిరాల నాగరాజు (31) గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్నాడు. గత నాలుగు రోజులుగా ఆయనకు జ్వరం వస్తుండడంతో వైద్యుల సలహా మేరకు హుజూర్‌నగర్‌లోని ఇంటి వద్దనే ఉంటున్నాడు. మధ్యాహ్నం అకస్మాత్తుగా గుండెలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే నాగరాజు మృతి చెందాడు. ఆయనకు భార్య రేణుక, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాగరాజు మృతి పట్ల కుటుంబ సభ్యులు, హుజూర్‌నగర్, గరిడేపల్లి ఎంపీడీఓలు సరోజ, లావణ్య, సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

నేడు దత్త జయంతి

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా మందిరంలో శని, ఆదివారం జరిగే దత్త జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాయి మందిర కమిటీ అధ్యక్షుడు టి.అంజయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దత్త జయంతిలో భాగంగా ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వి.నాగేశ్వరరావు, ఆకుల రాము, వి.వెంకయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలో గల అమరవీరుల స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఆశగా ఎదురుచూస్తున్న పేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూకల లక్ష్మీనర్సమ్మ, కొప్పుల నాగమ్మ, షేక్ కాశీం, వెంకటరెడ్డి, నర్సింహాచారి, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు తొలగించాలని వినతి

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామంలో బెల్టు దుకాణాలను తొలగించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు శుక్రవారం కోదాడ ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్‌ఐ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తుడు బచ్చలకూరి సూరి మాట్లాడుతూ.. గ్రామంలో బెల్టు దుకాణాలను విచ్చలవిడిగా ఏర్పాటు చేసి మద్యాన్ని ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో సామాన్య ప్రజానీకం నిలువు దోపిడీకి గురువుతున్నారని తెలిపారు. తక్షణమే గ్రామంలోని బెల్టు దుకాణాలను అరికట్టాలని లేనియెడల గ్రామంలో ప్రజలను పెద్దఎత్తున సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలమర్రి గ్రామస్తులు బచ్చలూరి సురేందర్, రాంపగు రమేష సురేష్, మనోజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో వంటావార్పు



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న యాకూబ్, మధ్యాహ్న భోజన కార్మికులు

గరిడేపల్లి : సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించబోయే మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం గరిడేపల్లి ఎంపీడీఓకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దీంతో వారు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏజెన్సీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్యాస్ అందించాలని, మెనూ చార్జీస్ పెంచాలని, మాస్కులు, యూనిఫాం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అంజయ్య, లలిత, మంగమ్మ, లక్ష్మి, వీరమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం

హుజూర్‌నగర్ : విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని ప్రణాళిక ప్రకారం చదివితే విజయం సాధ్యమని వ్యక్తిత్వ వికాస నిపుణుడు చిట్టెంశెట్టి అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించుటకు విద్యార్థులు ఎలా చదవాలో వివరించారు. పరీక్ష సమయంలో ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని చెప్పారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగాం, టీవీకి విద్యార్థులు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా చదవాలన్నారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణిదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రూప్‌- 2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- కోదాడ పట్టణ పరిధిలో 19 కేంద్రాలు
- హాజరుకానున్న 7920 మంది అభ్యర్థులు

కోదాడ : ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూప్‌- 2 పరీక్షల కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు కోదాడ పరిధిలో 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కోదాడ పట్టణంలో 16 సెంటర్లు చిలుకూరు మండల పరిధిలో 2 సెంటర్లు, అనంతగిరిలో 1 సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఆది, సోమవారంలో ఉదయం, సాయంత్రం గ్రూప్‌–2 పరీక్షలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12: 30 వరకు పేపర్‌–1, 2: 30 నుంచి 5 గంటల వరకు పేపర్‌–2, సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12: 30 వరకు పేపర్‌- 3, సాయంత్రం 2: 30 నుంచి 5 గంటల వరకు పేపర్‌- 4 పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు కోదాడ పరిధిలో 7,920 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని గ్రూప్‌- 2 పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్, కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు బోళ్ల సైదిరెడ్డి కోరారు.

సీఈఓపై చర్యలు తీసుకోవాలని ధర్నా



తెల్లబల్లి సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పుల్లయ్య కుటుంబసభ్యులు

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓపై చర్యలు తీసుకోవాలని వాయిలసింగారం గ్రామానికి చెందిన రైతు బుర్రా పుల్లయ్య కుటుంబ సభ్యులు కనకమ్మ, సైదులు, సతీష్ కోరారు. ఈమేరకు శుక్రవారం సహకార సంఘం కార్యాలయానికి తాళం వేసి ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కనకమ్మ మాట్లాడుతూ తన భర్త పుల్లయ్య సహకార సంఘంలో సభ్యుడని, రెండేళ్ల కిందట విద్యుదాఘాతంతో మృతి చెందాడని, ఆయనకు సహకార సంఘం నుంచి మంజూరు కావాల్సిన బీమా డబ్బులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు. బీమా డబ్బుల కోసం సీఈఓకు రూ.20 వేలు లంచం ఇచ్చామని, అయినా నేటికీ ఆయన బీమా మంజూరు చేయించడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై సీఈఓను పలుమార్లు అడగడంతో పుల్లయ్య పేరిట రుణం ఉందంటున్నాడని కాని సంబంధిత ఫైల్ చూపించడం లేదన్నారు. గతంలో ఆయనపై డీసీఓకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. అయినా స్పందన కరువైందన్నారు. ఈ విషయంపై సీఈఓ ప్రభాకర్ రావును సంప్రదించగా స్పందించలేదు.

ఆర్‌-9 ఎత్తిపోతల పథకానికి నీటి విడుదల

మునగాల : మండలంలోని సాగర్ ఎడమ కాలువపై మునగాల శివారులో గల ఆర్‌- 9 ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుత యాసంగి సీజన్ సాగుకు నీటిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కాలే సామియేలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమానికి కృషిచేస్తుందన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు పుష్కలంగా ఉండడంతో సాగునీటిని విడుదల చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సాగునీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం సిబ్బంది దేవరం శ్రీనివాసరెడ్డి, పందిరి శ్రీనివాస రెడ్డి, రైతులు విజయ్, పాషా పాల్గొన్నారు.



సాగునీటిని విడుదల చేస్తున్న సామియేలు

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్

నడిగూడెం : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాను స్వచ్ఛందంగా డెస్క్ బెంచీలు, రూ. 50 వేల విలువ గల సైన్స్ కిట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్

రిసోర్స్ పర్సన్ల అరెస్ట్ అన్యాయం

కోదాడ : తమ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్న మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్లను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరికి మద్దతుగా నిలిచిన సీఐటీయూ నాయకులను కూడా అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారంతా పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీ యూ నాయకులు కోటగికి వెంకటనారాయణ, ఎం.ముత్యాలు మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా పని చేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. గడిచిన ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. శాంతియుత ధర్నాకు వెళ్తున్న ఆర్పీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం అన్యాయమని, వారికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. వ్యక్తిగత పూచికత్తుతో ఆర్పీలను పోలీసులు మధ్యాహ్నం తరువాత విడుదల చేశారు.



కోదాడ పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న ఆర్పీలు, సీఐటీయూ నాయకులు

16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 15 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో పూజలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈమేరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

ధనుర్మాస ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ..

పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దామోదరాచార్యులు, పురుషోత్తమశర్మ సోమలక్ష్మి, శైలజ, అనీల్, రాధిక, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబైన సీతారామచంద్రస్వామి ఆలయం

బూరుగడ్డలో కుంకుమార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం సహస్రనామ కుంకుమార్చనను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంగళాశాసనం, సహస్రనామ కుంకుమార్చన, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, గోపూజ, అనంతరం ఆరగింపు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

మాలధారులకు అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మోతె : మండలంలోని రాంపురంతండాలో శుక్రవారం 60కి మంది అయ్యప్ప మాలధారులకు హిజ్రా శిల్పతో పాటు మరో పది మంది హిజ్రాలు అన్నదానం నిర్వహించారు. ముందుగా అయ్యప్ప మాలధారులు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు లక్ష్మయ్య, గురుస్వామి గుండ్లపల్లి నాగేశ్వరరావు, కాశయ్య, బొడ్డు శ్రీను, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో శుక్రవారం జీవన్‌రెడ్డి శిరీషా దంపతులు మాలధారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.